సాక్షి నంద్యాల

ఆదివారం | 27 | ఆగస్టు | 2023



'రణమండల'లో భక్తుల రద్దీ

ఆదోనిఅర్బన్ : శ్రావణ మాసం రెండో శనివారం రణమండల ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు.



80 టీఎంసీల నీరు

హొళగుంద: కర్ణాటకలోని హొస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర డ్యాంలో 80 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 1,206, ఔట్‌ఫ్లో 9,784 క్యూసెక్కులుంది.



జల్సాల కోసం బైక్ చోరీలు

జల్సాల కోసం బైకులు చోరీ చేస్తున్న అంతర్ జిల్లా దొంగలను కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 13 ద్విచక్ర వాహనాలను రికవరీ చేశారు. 8లో▸

న్యూస్‌రీల్

మిర్చి క్వింటా గరిష్టం రూ. 22,800

నంద్యాల(సెంట్రల్): స్థానిక టెక్కె మార్కెట్ యార్డులో ఎండు మిర్చి అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా సూపర్-10, తేజ, సూపర్-5, బ్యాడిగ రకాలు అమ్మకానికి వస్తున్నాయి. శనివారం యార్డులో సూపర్-10 రకం జనరల్ కనిష్ట ధర క్వింటాలు రూ.20,000, గరిష్ట ధర రూ.22,800, మోడల్ ధర రూ.22,100గా ధర పలికింది. సూపర్-10 తాలు రకం క్వింటాలు కనిష్ట ధర రూ.10,800, గరిష్ట ధర రూ.10,800, మోడల్ ధర రూ.10,800గా నమోదైనట్లు మార్కెట్ యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి కల్పన తెలిపారు. రైతన్నలు శీతల గోదాముల వద్ద అక్రమార్కులకు అమ్మి నష్టపోవద్దని, యార్డులో ధ్రువీకృత వ్యాపరస్తుల వద్దే అమ్మి మంచి ధరను పొందాలని సూచించారు.

పశుసంవర్ధక శాఖ డీడీగా రమణమూర్తి



నంద్యాల(సెంట్రల్): జిల్లా పశుసంవర్ధక శాఖ నూతన ఉప సంచాలకులుగా పి. వెంకట రమణమూర్తి శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి నుంచి బాధ్యతలు అందుకున్నారు. నూతన డీడీ వెంకటరమణమూర్తి గతంలో ప్యాపిలిలో సహాయ సంచాలకులుగా పని చేస్తూ పదోన్నతిపై వచ్చారు. డీడీ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి సహోద్యోగులతో కలిసి కృషి చేస్తానన్నారు. ఆయనను నంద్యాల ప్రాంతీయ పశువైద్యశాల, జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో పశువైద్యులు శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



5వ తరగతి విద్యార్థినులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయిని

విలీనం.. సత్ఫలితం

- జిల్లాలో 133 హైస్కూళ్లలో 195 ప్రాథమిక పాఠశాలల విలీనం
- 3,4,5 తరగతులు సమీపంలోని హైస్కూళ్లలో విలీనం
- 3వ తరగతి నుంచే సబ్జెక్టుకో ఉపాధ్యాయుడు
- చిన్నారులకు ప్రాథమిక దశలోనే అత్యుత్తమ విద్యాబోధన
- 16,500 మంది విలీన విద్యార్థులకు సృజనాత్మక బోధన

'విద్యావస్థను ప్రక్షాళన చేయాలి.. చదువుకు పేదరికం అడ్డు కాకూడదు.. ప్రతి బిడ్డా బడికి వెళ్లాలి.. చదువుకుకుని వృద్ధిలోకి రావాలి.. పేద విద్యార్థులను సైతం కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలి'.. ఇదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం. అందులో భాగంగా ప్రాథమిక విద్య బలోపేతానికి అమలు చేసిన విలీన ప్రక్రియ సత్ఫలితాలనిస్తోంది. 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతోంది. సబ్జెక్ట్ ఉపాధ్యాయులు అందుబాటులోకి రావడంతో విద్యాప్రమాణాలు ఊహించిన దానికంటే మెరుగుపడుతున్నాయి.

ఆళ్లగడ్డ: చిన్నారుల్లో 8 ఏళ్లలోపే మేధో వికాసం పూర్తి స్థాయిలో ఉంటుందని పలు శాస్త్రీయ పరిశోధనలు వెల్లడిస్తున్న నేపథ్యంలో పునాది విద్య బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. దేశంలోనే తొలిసారిగా విలీన విధానాన్ని అమలు చేసి పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్‌ను అందిస్తోంది. మొదటి విడతగా నంద్యాల జిల్లాలో 195 ప్రాథమిక పాఠశాలల్లోని మూడు, నాలుగు, ఐదో తరగతుల విద్యార్థులను సమీపంలోని 133 ప్రభుత్వ, పురపాలక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. అలాగే విద్యార్థులకు సబ్జెక్ట్ వారీగా టీచర్లను నియమించి విద్యాభ్యాసం ఆహ్లాదంగా కొనసాగేలా జాగ్రత్తలు తీసుకుంది. ఆయా తరగతుల్లో ఇంగ్లిష్, తెలుగు, సైన్స్, గణితం సబ్జెక్టులకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులు ఉన్నారు. దీంతో విద్యార్థులకు సబ్జెక్టుపై పట్టు పెరుగుతోంది. వీటికి తోడు విద్యార్థులకు హిందీ పదాలను కూడా నేర్పిస్తున్నారు. గతంలో 1 నుంచి 5 తరగతులకు ఒకరు లేదా ఇద్దరు మహా అయితే ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉండేవారు. తరగతికి సంబంధించి అన్ని సబ్జెక్టులు ఒక్కరే బోధించేవారు. దీంతో బోధన అంతంత మాత్రంగా ఉండటంతో పాటు విద్యార్థుల నైపుణ్యాలు పెద్దగా మెరుగుపడేవి కావు. దీర్ఘకాలంగా ప్రాథమిక విద్యావిధానం సరిగా లేకపోవడమే నాసిరకం ప్రమాణాలకు కారణమని అనేక నివేదికలు తేల్చి చెప్పిన నేపథ్యంలో పునాది స్థాయి నుంచే బంగారు భవితకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాటలు వేస్తోంది. ఉత్తమ బోధనతోపాటు పైతరగతులకు వెళ్లే కొద్దీ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దడమే లక్ష్యంగా 2022 – 23 విద్యా సంవత్సరం నుంచి విలీన (మెర్జ్) విద్యా విధానానికి నాంది పలికింది. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ ఒకే కాంపౌండ్‌లో చదువుకోవడం ద్వారా విద్యార్థుల్లో పఠనాశక్తి, సృజనాత్మక శక్తి పెరుగుతుండటంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన విలీన విద్యా విధానం సత్ఫలితాలను ఇస్తోంది.

4వ తరగతి నుంచి బైజూస్ కంటెంట్..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీని తట్టుకునే విధంగా నాణ్యమైన విద్య అందించేందుకు బైజూస్ ఎడ్‌టెక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. విలీన స్కూళ్లలో 4వ తరగతి నుంచే బైజూస్ ద్వారా ఆన్‌లైన్‌లో వీడియో పాఠాలు అందిస్తుండటంతో విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే సబ్జెక్ట్‌లపై అవగాహన పెరుగుతూ బట్టీ చదువులకు స్వస్తి పలుకుతున్నారు.

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు	విద్యార్థులు (ప్రస్తుతం)	విలీనం (మెర్జ్) అయిన ప్రాథమిక స్కూళ్లు	హైస్కూళ్లు (3 నుంచి 10వ తరగతి వరకు)
1,441	1,96,335	195	133

విలీన స్కూళ్లలో 3 నుంచి 5 వరకు విద్యార్థులు **16,500**

అత్యుత్తమ విద్యాబోధన..

విలీన విద్యార్థులు సెకెండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల బోధన నుంచి స్కూల్ అసిస్టెంట్‌ల బోధన అందుకుంటున్నారు. ఉన్నత పాఠశాలల్లో ఉన్నత స్థాయిలో సౌకర్యాలు, ల్యాబ్‌లు, లైబ్రరీ, ప్లే గ్రౌండ్, క్రీడా సామగ్రితో పాటు పైతరగతుల విద్యార్థుల ప్రవర్తన, వారి ఆలోచనలు విలీన విద్యార్థులకు అలవడుతున్నాయి.



మూడు ప్రైమరీ స్కూల్ విలీనమైన ఆళ్లగడ్డ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల

ఆరంచెల విధానం.. భవిత స్వర్ణమయం

విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో పలు సంస్కరణలు చేసింది. ఫౌండేషన్ స్కూల్ విధానానికి శ్రీకారం చుట్టింది. దీంతో చిన్నారుల్లో ఆరేళ్ల నిండే సరికి అక్షర జ్ఞానాన్ని సంపాదించుకుంటున్నారు. అలాగే 3వ తరగతి నుంచే సబ్జెక్టుల వారీగా విద్యాబోధన జరుగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాలన్నీ ఇకపై శాటిలైట్ స్కూళ్లుగా, 1, 2 తరగతులతో కలిపిన స్కూళ్లను ఫౌండేషన్ స్కూళ్లుగా, 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ ఉన్న స్కూళ్లను ప్రీ హైస్కూళ్లుగా, 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ ఉన్న స్కూళ్లను హైస్కూళ్లుగా, హైస్కూళ్లతో కలిపి ఇంటర్ మీడియట్ వరకూ ఉన్న స్కూళ్లను హైస్కూల్ ప్లస్ స్కూళ్లుగా మార్పు చేశారు. ఈ ఆరంచెల విధానంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జగన్ మామయ్యకు థ్యాంక్స్



నేను 1వ తరగతి నుంచి 3వ తరగతి వరకు మా వార్డు 1, 2 చిన్న బడిలో చదువుకున్నా. పోయిన సంవత్సరం మా బడిలో చదువుతున్న 3, 4, 5 తరగతుల వారిని అందరిని పాలసాగరం హైస్కూల్‌లో కొందరిని, బాలికల హైస్కూల్లో కొందరిని మెర్జ్ చేశారు. నేను గర్ల్స్ హైస్కూలుకు 4వ తరగతి నుంచి వస్తున్నాను. ఒక్కో సబ్జెక్ట్ ఒక టీచర్ ఉన్నారు. చిన్నప్పటి నుంచే పెద్ద పిల్లలతో కలిసి చదువుకునే అవకాశం కల్పించిన జగన్ మామయ్యకు థ్యాంక్స్.

– మధువీణ, 5వ తరగతి, ఆళ్లగడ్డ

కొత్త ప్రపంచంలోకి వచ్చినట్టుంది



హైస్కూల్‌లో పెద్దతరగతి అక్కవాళ్లతో కలిసి చదువుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఒక్కో సబ్జెక్ట్‌ను ఒక్కో మేడం చెబుతుండటంతో చాలా సులభంగా అర్థం అవుతున్నాయి. బట్టీ పట్టకుండానే బాగా గుర్తుంటున్నాయి. డిజిటల్ తరగతులు, ఆట వస్తువులు అన్ని చాలా బాగున్నాయి. కొత్త ప్రపంచంలోకి వచ్చినట్లుగా ఉంది. – శివమణి, 5వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల

మంచి ఫలితాలు వస్తున్నాయి



దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్లతో విద్యాబోధన చేసేలా తీసుకు వచ్చిన విలీన స్కూల్ విధానం మంచి ఫలితాలు వస్తున్నాయి. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి బాగా పెరుగుతోంది. విలీన స్కూళ్లలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగింది. డిజిటల్ తరగతులు కూడా కొనసాగుతున్నాయి.

– సుధాకర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి, నంద్యాల

హైకోర్టు జడ్జీలకు ఘన స్వాగతం



హైకోర్టు జడ్జి కృష్ణమోహన్‌కు పూలబొకేను అందజేస్తున్న కలెక్టర్ సృజన



హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డికి పూలబొకేను అందజేస్తున్న ఎస్పీ జి.కృష్ణకాంత్

కర్నూలు(సెంట్రల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ప్రారంభోత్సవానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులకు కలెక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్ ఘన స్వాగతం పలికారు. కర్నూలు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి, కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డికి ఏపీ పోలీసు గెస్టు హౌస్‌లో, రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో కలెక్టర్, ఎస్పీ, ఏడో అదనపు జిల్లా కోర్టు జడ్జి జస్టిస్ భూపాల్‌రెడ్డి పూలబొకేలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారికి శాలువ కప్పి సన్మానం చేశారు.

భ్రమరాంబకు ఊయల సేవ



ఊయల సేవను నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీశైలంటెంపుల్: అష్టాదశ శక్తిపీఠంగా వెలసిన శ్రీభ్రమరాంబాదేవికి శనివారం మూలానక్షత్రం సందర్భంగా ఊయల సేవను అర్చకులు, వేదపండితులు, ఈఓ లవన్న శాస్త్రోక్తపూజలతో నిర్వహించారు. ఊయలలో స్వామిఅమ్మవార్ల మూర్తులను వేంచేయింపజేసి షోడశోపచారపూజలను నిర్వహించిన అనంతరం అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామపూజలు శాస్త్రోక్తంగా చేశారు. అలాగే పల్లకీ సేవలో భాగంగా పల్లకీలో ఉత్సవమూర్తులను ఉంచి మేళతాళాలతో ఆలయ ప్రదక్షిణ చేశారు.

శ్రీశైలం డ్యాం నీటిమట్టం 855.60 అడుగులు

శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం జలాశయ నీటిమట్టం శనివారం సాయంత్రం సమయానికి 855.60 అడుగులకు చేరుకుంది. జలాశయం ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహం నిలిచిపోయిన విషయం తెలిసిందే. జలాశయం నుంచి దిగువ ప్రాంతాలకు శుక్రవారం నుంచి శనివారం వరకు 19,671 క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టారు. ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్‌కేంద్రంలో 4.535 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. అనంతరం 8,763 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 6వేల క్యూసెక్కులు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి 490 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజలస్రవంతికి 1,688 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కుల నీటిని వదిలారు. ప్రస్తుతం జలాశయంలో 33.3620 టీఎంసీల నీరు నిల్వ ఉంది.


ప్రహ్లాదుడి వైభోగం.. చూసిన కనులదే భాగ్యం

- నిత్య సేవలతో అలరారుతున్న ప్రహ్లాదరాయలు
- వాహన, రథోత్సవ సేవలు ప్రత్యేకం
- ఏకాదశి మినహా నిత్య పంచ రథాలపై ఊరేగింపు
- సప్తరాత్రోత్సవాల్లో అశ్వ, గజ వాహనాలపై దర్శనం

మహిమాన్విత యతివరేణ్యులు శ్రీ రాఘవేంద్రస్వామి మొదటి అవతారం ప్రహ్లాదరాయలు. అలనాడు ప్రహ్లాదరాయలు యజ్ఞం చేసిన చోటనే రాఘవేంద్రులు సశరీరంగా బృందావనస్థులయ్యారు. సద్గురుడు యతి కావడంతో శ్రీమఠంలో ఉత్సవమూర్తిగా ప్రహ్లాదరాయలు వర్ధిల్లుతున్నారు. ఇక్కడ ఊరేగింపులు, వాహన సేవలు ప్రహ్లాదరాయల మూలవిరాట్‌కు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. నిత్య సేవలతో ప్రహ్లాదరాయలు అలరారుతూ భక్తజనులకు కనువిందు చేస్తున్నారు. ఉత్సమూర్తి సేవల వైభోగం తెలుసుకుందాం..



సింహవాహనంపై కొలువుదీరిన ప్రహ్లాదరాయల సేవలో పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు (ఫైల్)





ఇటీవల పునరుద్ధరించిన వెండి రథం

మంత్రాలయం: సద్గురు రాఘవేంద్రుడి సన్నిధిలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను పంచరథాలపై ఊరేగించడం ఆచారం. ఏకాదశి రోజు మినహా నిత్యం ప్రహ్లాదరాయల రథయాత్రలు ఉంటాయి. శ్రీమఠంలో చెక్క, వెండి అంబారీ, వెండి, స్వర్ణ, నవరత్న రథాలు ఉన్నాయి. రోజూ రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ప్రహ్లాదరాయల రథోత్సవాలు నిర్వహిస్తారు. 2016 ఏడాది వరకు ఇక్కడ ప్రత్యక్ష గజవాహన సేవ ఉండేది. వన్యప్రాణుల సంరక్షణ చట్టం నేపథ్యంలో 2016 డిసెంబర్ 4న అటవీశాఖ అధికారులు ఏనుగును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుత పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల చేతుల మీదుగా తిరుపతి జంతు ప్రదర్శనశాలకు తరలించారు. ఇక పంచరథాల్లో మొదటగా చెక్కరథంపై, తర్వాత వరసగా వెండిఅంబారీ, వెండి, బంగారు, నవరత్న రథాలపై రాయలను ఊరేగిస్తారు. శ్రీమఠం ప్రాకారంలో గర్భాలయం చుట్టూ రథయాత్రలు చేపడతారు.

చెక్కరథం

టేకు కలపతో చెక్క రథం తయారు చేశారు. మొదటగా ప్రహ్లాదరాయలను ఈ రథంపైనే ఊరేగిస్తారు. ఈ రథ సేవకు రోజుకు రూ. 1500 చెల్లించాల్సి ఉంటుంది.

వెండి గజవాహనం

2016 ఏడాది వరకు సహజ సిద్ధ ఏనుగుతో ఇక్కడ వాహనోత్సవం చేపడుతూ వచ్చారు. ఏనుగును తరలించిన తర్వాత వెండి గజ వాహనం అందుబాటులోకి తెచ్చారు. 15 అడుగుల ఎత్తులో వాహనం రూపొందించి భుజ భాగాన బంగారు మండపం ఏర్పాటు చేశారు.

వెండి రథం..

ఇంతకు మునుపు ఉన్న వెండి రథాన్ని ఇటీవల పునరుద్ధరించారు. ఈ ఏడాది జూలై 16 తేదీన పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల స్వహస్తాలతో కలశస్థాపన చేయించి రథోత్సవాన్ని ప్రారంభించారు. దాదాపు యాభై ఏళ్ల నుంచి ఇక్కడ వెండి రథోత్సవం చేపడతున్నారు. వెండి రథ సేవకు రోజుకు రూ. 2,500 చెల్లించాల్సి ఉంటుంది.

స్వర్ణ రథం..

ఎగిరే గుర్రాలు, ఆకట్టుకునే దేవతామూర్తుల ప్రతిమలతో స్వర్ణ రథాన్ని రూపొందించారు. 40 ఏళ్ల క్రితం నుంచి ఈ రథం నిర్వహణ ఉందని మఠం అధికారులు పేర్కొంటున్నారు. ఈ రథ సేవకు రోజుకు రూ. 7 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

నవరత్న రథం..

కెంపు (మాణిక్యం), వజ్రం, నీలం, పుష్యరాగం, ముత్యం, పగడం (ప్రవాళం), గోమేధికం, వైడ్యూరములను నవరత్నాలుగా పేర్కొంటారు. ఈ రత్నాలను వినియోగించి రథాన్ని రూపొందించారు.జోడి మయూరాల (నెమళ్లు) ప్రతిమలు వాహనాలుగా అమర్చారు. రథ సేవలో పాల్గొను భక్తులు రోజుకు రూ. 13 వేలు చెల్లించి నమోదు చేసుకోవాలి.

సువర్ణ పల్లకీ సేవ..

బంగారు పల్లకీ సేవకు ప్రత్యేకత ఉంది. వాహన, రథోత్సవ సేవలు ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలకు నిర్వహిస్తుండగా బంగారు పల్లకీ సేవలో మాత్రం రాఘవేంద్రస్వామి వెండి ప్రతిమను ఊరేగిస్తారు. రోజుకు రూ. 9 వేలు చెల్లించి భక్తులు సేవలో పాల్గొనాల్సి ఉంటుంది.

సప్తరాత్రోత్సవాల్లో మహారథం..

రాఘవేంద్రుల సప్తరాత్రోత్సవాల్లో భాగంగా రథోత్సవాల అనంతరం రోజుకో వాహనంలో ఉత్సవమూర్తిని ఊరేగిస్తారు. విశేష అలంకరణతో అశ్వ, గజ, సింహ వాహనోత్సవాలు నిర్వహిస్తారు. ఉత్తరారాధన రోజు మహారథంపై ప్రహ్లాదరాయలు మంత్రాలయం పుర వీధుల్లో ఊరేగుతారు.

ఇతర సేవలు..

వాహన, రథ సేవలతోపాటు ప్రత్యేకంగా రాయరు పాద సేవ చేస్తారు. అంతేగాక ఊంజల సేవ, స్వ సేవ, పూర్ణసేవలు చేపడతారు. సర్వే సేవ రూ. 300, ఊంజల సేవ రూ. 400, కనక కవచ సమర్పణ సేవ రూ. 7వేలు చెల్లించాల్సి ఉంది. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటలు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు సేవలు కొనసాగుతాయి. సేవ కోసం ఆన్‌లైన్‌లోనో srsmutha.org, srsmutha.online వెబ్‌సైట్లను సంప్రదించాలి.

పరమ పవిత్రంగా సేవలు

మధ్వమూల సంస్థానం శ్రీమఠంలో ఆనవాయితీ పరమ పవిత్రంగా సేవలు కొనసాగుతున్నాయి. ఉత్సవమూర్తికి ఏకాదశి మినహా రోజూ రథోత్సవాలు నిర్వహిస్తాం. భక్తులు సైతం సేవల్లో పాల్గొనేందుకు అమిత ఆసక్తి చూపుతారు. భక్తులను సద్గురువు రాఘవేంద్రులు దగ్గరనుంచి దీవెనలు కురిపిస్తున్నారు. రోజురోజుకు శ్రీమఠానికి భక్తుల తాకిడి పెరుగుతూనే ఉంది.

– సుభుదేంద్రతీర్థులు, శ్రీమఠం పీఠాధిపతి



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

నంద్యాల జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 91549 87033 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
నంద్యాల	రూ.1,190/-	డోన్	రూ.1,075/-
ఆళ్లగడ్డ	రూ.1,265/-	నందికొట్కూరు	రూ.1,075/-
బనగానపల్లె	రూ.1,040/-	శ్రీశైలం	రూ.1,125/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

27-08-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

జల్సాల కోసం బైక్ చోరీలు!

- పట్టుబడిన ఐదుగురు దొంగలు
- ఇందులో ముగ్గురు మైనర్లు
- రూ.13.55 లక్షలు విలువ చేసే 13 వాహనాలు సీజ్

కర్నూలు: ఇళ్ల ముందు పార్క్ చేసిన బైకులను చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాను నాల్గో పట్టణ పోలీసులు పట్టుకుని కటకటాలకు పంపారు. ఎస్‌ఐలు పెద్దయ్యానాయుడు, మోహన్ కిషోర్‌రెడ్డి, మధుసూద న్‌లతో కలసి సీఐ శంకరయ్య శనివారం మధ్యాహ్నం స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. నంద్యాల పట్టణం సలీం నగర్‌కు చెందిన షేక్ మహబూబ్ బాషా (19), హరిజన మట్టుపల్లి వెంకటసాయి కౌశిక్ (18)తో పాటు సమీప కాలనీలో నివాసముంటున్న మరో ముగ్గురు మైనర్లు జట్టుగా ఏర్పడ్డారు. జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించుకునే మార్గాన్ని ఎంచుకున్నారు. రాత్రివేళల్లో రెక్కీ నిర్వహించి ఇళ్ల ముందు పార్క్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి గుట్టుగా మరో ప్రాంతానికి దాటించి విక్రయించి వచ్చిన సొమ్ముతో జల్సాలు చేసేవారు. షేక్ మహబూబ్ బాషా ఇంటర్, వెంకటసాయి కౌశిక్ 10వ తరగతి వరకు చదువుకున్నారు. ఒకరు పెయింటింగ్, మరొకరు ప్యాకింగ్ పని చేసేవారు. జల్సాలకు అలవాటు పడి ఇందుకు డబ్బులు అవసరం అవ్వడంతో ముగ్గురు మైనర్ల(జువైనల్స్)తో జతకట్టి చోరీల బాట పట్టారు.

ఖరీదైన వాహనాలు నడపాలన్నది మైనర్ల కోరిక...

ఖరీదైన వాహనాలు నడపాలన్నది ఆ ముగ్గురి మైనర్ల కోరిక. 6వ తరగతి లోపే చదువు మానేసిన ఆ మైనర్లకు కాలేజీ విద్యార్థులు నడిపే ఖరీదైన వాహనాలు నడపాలన్నది కోరిక. ఇళ్ల ముందు పార్క్ చేసిన బండ్లను చోరీ చేసి మరో ప్రాంతంలో దాచివుంచి రాత్రివేళల్లో వాటిపై తిరుగుతుండేవారు. ఈ క్రమంలోనే షేక్ మహబూబ్ బాషా, వెంకటసాయి కౌశిక్‌తో పరిచయం ఏర్పడి జట్టు కట్టి నేరాల బాట పట్టారు.

సీసీ ఫుటేజీ ద్వారా ఛేదించిన పోలీసులు...

షేక్ మహబూబ్ బాషాతో పాటు మైనర్‌కు గతంలోనే నేరచరిత్ర ఉంది. నంద్యాల, ఆళ్లగడ్డ పట్టణాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసి జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చారు. ఆ తర్వాత ఐదుగురు జట్టుగా ఏర్పడి కర్నూలులో 8, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఒకటి, ప్రకాశం జిల్లా కనిగిరి, బెస్తవారిపేట, ఒంగోలు ప్రాంతాల్లో నాలుగు మోటర్‌సైకిళ్లు చోరీ చేశారు. కర్నూలు కృష్ణానగర్‌కు చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీసులు రంగంలోకి దిగారు. సీసీ ఫుటేజీ ఆధారంగా పక్కా సమాచారంతో సమ్మర్ స్టోరేజ్‌కు వెళ్లే దారిలో పంచలింగాలకు చెందిన నాగరాజుతోట వద్ద ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. నాగరాజు తోట వద్ద ఐదు మోటర్‌సైకిళ్లు, సమ్మర్ స్టోరేజీ సమీపంలోని ముళ్ల పొదల్లో దాచివుంచిన ఎనిమిది మోటర్‌సైకిళ్లు కలిపి రూ.13.55 లక్షలు విలువ చేసే 13 ద్విచక్ర వాహనాలను రికవరీ చేసినట్లు సీఐ శంకరయ్య తెలిపారు. మోటార్‌సైకిల్ దొంగలను గుర్తించడంలో ప్రతిభను కనపరచిన క్రైం పార్టీ పోలీసులు ఖాద్రి, షాకీర్, కమలనాయక్, జినుస్, గోవిందు, ఎల్లా శివుడు, శ్రీనివాసులు, రంగన్న తదితరులను సీఐ అభినందించారు.



దొంగల వివరాలను వెల్లడిస్తున్న సీఐ శంకరయ్య

చాగలమర్రి కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- కళాశాల మొదటి అంతస్తు పైనుంచి దూకిన వైనం
- వెన్నుముకకు తీవ్ర గాయం
- నంద్యాల ఆసుపత్రికి తరలింపు

చాగలమర్రి: మండల కేంద్రమైన చాగలమర్రిలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని దీపిక (18) ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తెలిపిన వివరాల మేరకు.. అవుకు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన రమేష్, వెంకటసుబ్బమ్మ దంపతుల కుమార్తె దీపిక స్థానిక కేజీబీవీ కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతోంది. శనివారం ఉదయం అల్పాహారం తీసుకున్న అనంతరం తాను చనిపోతానని సహ విద్యార్థులకు చెప్పి కళాశాల మొదటి అంతస్తుకు వెళ్తుండగా స్నేహితులు వారించి పట్టుకున్నారు. అయినా వారి నుంచి విడిపించుకుని భవనంపైకి వెళ్లి కిందకు దూకింది. వెన్నుముకకు తీవ్ర గాయాలు కావడంతో ఎస్‌ఓ సునీత వెంటనే స్థానిక కేరళా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి నంద్యాలకు రెఫర్ చేయగా 108లో నంద్యాల శాంతిరాం ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి చదువు ఒత్తిడినా, ఇతర కారణాలా? అనేది తెలియాల్సి ఉంది. శుక్రవారం రాత్రి అధ్యాపక సిబ్బంది హబీబున్నిసా, అలిమేలు బాయి, సిద్దేశ్వరమ్మలు విధి నిర్వహణలో ఉన్నారు. కాగా విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అక్కడే ఉన్న ఓ అధ్యాపక సిబ్బంది సంఘటన స్థలానికి రాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కళాశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు దాదాపు 280 మంది విద్యార్థినులు చదువు అభ్యసిస్తున్నారు. కాగా రెండేళ్లుగా ఇక్కడి సిబ్బంది మధ్య అంతర్గత విభేదాలతో విద్యార్థినిలు అవస్థలు పడుతున్నట్లు సమాచారం. జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



చికిత్స పొందుతున్న దీపిక



చాగలమర్రి కేజీబీవీ కళాశాల

ఉర్దూ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు (న్యూసిటీ): డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో 2023–24 విద్యా సంవత్సరానికి నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ కోర్సుల్లో మొదటి సంవత్సరంలో చేరేందుకు ఓఏఎండీసీ పోర్టల్‌లో ఫేస్–2 అడ్మిషన్ల కింద సెప్టెంబర్ 1వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ బాయినేని శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో బీఏ ఎకనామిక్స్, బీకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీబీఏ బిజినెస్ అనాలిటిక్స్ హానర్స్ కోర్సుల్లో విద్యార్థులు చేరవచ్చని పేర్కొన్నారు. ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ లోగా https://cets.apsche.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : రాజ్ విహార్ హోటల్ పైన, మెయిన్ రోడ్డు, గుంతకల్

సూచనాత్మక స్వాధీనతా ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్–II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్ ఉన్నాము.
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలెనందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.
ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 22 ఆగష్టు 2023న సూచనాత్మకంగా స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) కె. హనుమప్ప, తండ్రి : కె. హనుమన్న, వయస్సు : 47 సం॥, నివాసం డి.నెం. 5/28, ఎస్. రంగపురం, యం. రంగపురం, మెట్టుపల్లి, పేపల్లి, కర్నూలు జిల్లా - 581221. 2) కె. రాజేశ్వరి, భర్త : కె. హనుమప్ప, వయస్సు : 45 సం॥, నివాసం డి.నెం. 9/863, హనుమప్ప వీధి, పేపల్లి, కర్నూలు జిల్లా–518221. 3) ఎస్. నాగేంద్ర, తండ్రి : ఎస్. తిమ్మప్ప, వయస్సు : 52 సం॥, నివాసం డి.నెం. 2-67, డౌన్ స్ట్రీట్, పేపల్లి, కర్నూలు జిల్లా - 518221	ఋణ ఖాతా నెం. GNTKLTF2110220008 ద్వారా రూ. 71,95,145/- (అక్షరాలా డెబ్బై ఒక్క లక్ష తొంబై ఐదు వేల నూట నలభై ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 13-02-2023

ఆస్తి వివరములు: కర్నూలు జిల్లా, పేపల్లి సబ్ డిస్ట్రిక్ట్, పేపల్లి గ్రామ పంచాయితీ మరియు గ్రామ అకౌంట్స్, వార్డు నెం. 9, సర్వాదు డ్రై, సర్వే నెం. 96 వద్ద డోర్ నెం. 9-682, అసెస్‌మెంట్ నెం. 2336 వద్ద ఎకరా 4.69 సెంట్లు ఎరిటింపబడ్డ, ఇల్లు. హద్దులు : తూర్పు : కమ్మర నాగరాజాచారి గారి ఖాళీ స్థలము, పడమర : గాజుల రాజు గారి ఖాళీ స్థలము, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : బస్టాండ్ కాంపౌండ్. పై సరిహద్దుల మధ్యనందు గల స్థలము తూర్పు నుండి పడమరకు 5 గజాలు లేదా 4.572 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 20 గజాలు లేదా 18.28 మీటర్లు, మొత్తం 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల స్థలము అందలి నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ దానికి చెందిన అన్ని ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్స్‌తో సహా స్థలం.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ సూచనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవి జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : గుంతకల్లు
తేది : 22-08-2023
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : రాజ్ విహార్ హోటల్ పైన, మెయిన్ రోడ్డు, గుంతకల్

సూచనాత్మక స్వాధీనతా ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్–II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్ ఉన్నాము.
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలెనందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.
ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 22 ఆగష్టు 2023న సూచనాత్మకంగా స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) డి. మస్తాన్ వలి ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : డి. మస్తాన్ వలి, తండ్రి : డి. మారెప్ప, వయస్సు : 57 సం॥, నివాసం డి.నెం. 9/444, పాత బస్టాండ్, పేపల్లి, కర్నూలు జిల్లా - 518221. 2) డి. రమీజాబీ, భర్త : డి. మస్తాన్ వలి, వయస్సు : 48 సం॥, నివాసం డి.నెం. 9/444, పాత బస్టాండ్, పేపల్లి, కర్నూలు జిల్లా - 518221. 3) డి. మస్తాన్ వలి, తండ్రి : డి. మస్తాన్ వలి, వయస్సు : 34 సం॥, నివాసం డి.నెం. 9/444, పాత బస్టాండ్, పేపల్లి, కర్నూలు జిల్లా - 518221. 4) డి. విశ్వకుమార్, తండ్రి : డి. చిన్న గురప్ప, వయస్సు : 48 సం॥, నివాసం శ్రీరాములపేట, పాతపేట, పత్తికొండ, కర్నూలు జిల్లా - 581380	ఋణ ఖాతా నెం. GNTKLTF1712300011 ద్వారా రూ. 1,32,21,282/- (అక్షరాలా ఒక కోటి ముప్పై రెండు లక్షల ఇరవై ఒక్క వేయి రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 24-01-2023

ఆస్తి వివరములు: ఐటమ్ నెం. 1 : కర్నూలు జిల్లా, పేపల్లి సబ్ డిస్ట్రిక్ట్, పేపల్లి అకౌంట్స్, వార్డు నెం. 9, కమర్షియల్ ఏరియా, సర్వే నెం. 297/ఏ1బి వద్ద ఎకరా 0.70 సెంట్లు, తూర్పు నుండి పడమర వైపుకి 57 అ॥ లేదా 17.366 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం వైపుకి 10.5 అ॥ లేదా 3.199 మీటర్లు, మొత్తం 598.5 చ॥అ॥ లేదా 66.5 చ॥గ॥లు లేదా 55.600 చ॥మీటర్లు విస్తీర్ణంలో కడప స్లాబ్ ఇల్లు మరియు షీట్ రూఫ్ హౌస్ తూర్పు నుండి పడమరకు 52 అ॥ లేదా 15.842 మీటర్లు, మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 10.5 అ॥ లేదా 3.199 మీటర్లు, మొత్తం 546 చ॥అ॥లు లేదా 50.723 చ॥మీటర్ల కడప స్లాబ్ ఇల్లు మరియు తూర్పు నుండి పడమరకు 5 అ॥ లేదా 1.523 మీటర్లు, మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 10.5 అ॥ లేదా 3.199 మీటర్లు మొత్తం 52.5 చ॥అ॥, 4.877 చ॥మీటర్ల ఎసిసి షీట్ రూఫ్ ఇల్లు మరియు తూర్పు నుండి పడమర వైపుకి 52 అ॥ లేదా 15.842 మీటర్లు, మరియు ఉత్తరం నుండి దక్షిణం వైపుకి 10.5 అ॥ లేదా 3.199 మీటర్లు మొత్తం 546 చ॥అ॥లు లేదా 50.723 చ॥మీటర్లు, కడప స్లాబ్ ఫస్ట్ ఫ్లోర్ అందలి ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 651 మరియు 1189, డోర్ నెం. 9.732 మరియు 9.733. హద్దులు : తూర్పు : నేషనల్ హైవే రోడ్డు, పడమర : రోడ్డు, ఉత్తరం : వైసాని మధుసూధనరావు గారి ఇల్లు, దక్షిణం : బల్లారి గురు ప్రసాద్ గారి ఇల్లు.
ఐటమ్ నెం. 2: కర్నూలు జిల్లా, పేపల్లి సబ్ డిస్ట్రిక్ట్, పేపల్లి అకౌంట్స్, వార్డు నెం. 9, కమర్షియల్ ఏరియా, సర్వే నెం. 297/ఏబి వద్ద ఎకరా 0.70 సెంట్లు, తూర్పు నుండి పడమర వైపుకి ఉత్తరం వైపున 34 అ॥ లేదా 11 గజాలు లేదా 1 ఇంచ్ లేదా 10.358 మీటర్లు, తూర్పు నుండి పడమర వైపున దక్షిణ భాగాన 24 అ॥ లేదా 8 గజాలు లేదా 7.312 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణాన తూర్పు వైపుకి 18 అ॥ లేదా 6 గజాలు లేదా 5.484 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణాన పడమర వైపుకి 21 అ॥ లేదా 7 గజాలు లేదా 6.398 మీటర్లు, మొత్తం 565.5 చ॥అ॥ లేదా 62.833 చ॥గ॥ల విస్తీర్ణంలో డి.నెం. 9/7/17/1 తో గల ఇల్లు. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : హాస్పిటల్ స్థలం, ఉత్తరం : తుగ్గలి గురు మూర్తి గారి ఇల్లు, దక్షిణం : మోదీకుల రమీజాబీ గారి స్థలము.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ సూచనాత్మక స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవి జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : గుంతకల్లు
తేది : 22-08-2023
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇంగ్లిష్‌పై పట్టు సాధించేలా తీర్చిదిద్దండి

- పరీక్ష రాసే విద్యార్థులకు సిలబస్ తెలియకపోతే ఎలా
- హెచ్‌ఎంలు క్లాస్‌లు తీసుకోవాలి
- నాడు – నేడు పనులు పూర్తి చేయండి
- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్
- ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించిన అధికారి

బనగానపల్లెరూరల్/అవుకు: భవిష్యత్‌లో ఉన్నత చదువులు అభ్యసించేందుకు ఇంగ్లిషు మీడియం ప్రధానమని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లిషుపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ సూచించారు. శనివారం ఆయన ఆర్‌జేడీ వెంకట కృష్ణారెడ్డి, డీఈఓ సుధాకర్ రెడ్డితో కలసి బనగానపల్లె, అవుకులో ఆకస్మిక తనిఖీలు చేపట్టి అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందిని హడలెత్తించారు. పలు పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాలను తనిఖీ చేసి వసతుల కల్పన, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. కొన్ని చోట్ల లోపాలు కనిపించడంతో అటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగాయి.

- బనగానపల్లె పట్టణంలోని కొండపేట ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేసి నాడు – నేడు పనులను డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు డెస్కులను అందుబాటులోకి తేవాలన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న చోట హెచ్‌ఎంలు తప్పనిసరిగా క్లాసులు తీసుకోవాలన్నారు.
- సచివాలయం–1, 2లను సందర్శించి సంక్షేమ పథకాల అమలు వివరాలు తెలుసుకున్నారు. వలంటీర్ల సెల్ ఫోన్లలో సీఆర్ఆర్ యాప్‌లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను ఏ విధంగా చేశారో పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.
- స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యూనిట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. ఏ సిలబస్‌పై పరీక్ష రాస్తున్నారని విద్యార్థులను ప్రశ్నించగా, కొందరు సరైన సమాధానం చెప్పక పోవడంతో ప్రిన్సిపాల్ సలీహాబేగంతో పాటు అధ్యాపకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని క్రైప గ్రామంలోని ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. అలాగే గ్రామంలోని సచివాయాలన్ని తనిఖీ చేసి జీఈఆర్ నమోదుపై వలంటీర్లకు సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు.
- అవుకు పరిధిలోని ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్లి అక్కడ విద్యాబోధనను పరిశీలించారు. సబ్జెక్ట్‌ల వారీగా పూర్తి చేసిన సిలబస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల వద్ద ఉన్న ట్యాబ్‌లను తీసుకొని బైజూస్ యాప్‌ను వినియోగిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలోని అవుకు–1 గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈఓలు స్వరూప, లలితాకుమారి, శ్రీధర్‌రావు, శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఈఓ అశ్విన్, పీఆర్ ఏఈ వెంకటరమణ తదితర అధికారులు ఉన్నారు.



అవుకు ఆదర్శ పాఠశాలలో ట్యాబ్ వినియోగాన్ని విద్యార్థినులను అడిగి తెలుసుకుంటున్న విద్యాశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్



బనగానపల్లె పట్టణం కొండపేట ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

మహిళలు జీవనోపాధి పెంచుకోవాలి

- సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్

వెల్దుర్తి: ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహంతో పొదుపు మహిళలు జీవనోపాధి పెంచుకవాలని సెర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) ఏఎండీ ఇంతియాజ్ అన్నారు. శనివారం ఆయన డీఆర్‌డీఏ/వైకేపీ పీడీ నాగ శివలీలతో కలిసి వెల్దుర్తి మండల కేంద్రంలో కోళ్ల ఫారం యూనిట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పట్టణానికే చెందిన పొదుపు మహిళ కురువ లక్ష్మీదేవి ఏర్పాటు చేసుకున్న బొరుగుల బట్టి యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ కోళ్లఫారం ఏర్పాటు చేసుకుంటున్న లబ్ధిదారురాలికి కోళ్లను అందించడంతోపాటు మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఇటీవల వైకేపీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం 23 శాతం జీతాల పెంచినట్లు ప్రకటించడంపై వైకేపీ సిబ్బంది సెర్ప్ సీఈఓకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీధర్‌రావు, వివిధ విభాగాల డీపీఎంలు నర్సమ్మ, అబ్దుల్ రెహమాన్, డాక్టర్ అనిల్‌కుమార్, స్త్రీనిధి జీఎమ్ సాగర్, ఏసీఎమ్ శేఖర్, హీసర్ ఎన్‌జీఓ ప్రతినిధి శ్యాం పాల్గొన్నారు.



వెల్దుర్తిలో బొరుగుల బట్టి యూనిట్‌ను పరిశీలిస్తున్న సెర్ప్ సీఈఓ ఇంతియాజ్

జగద్గురుస్వామి ఆధ్వర్యంలో అయాచార లింగదీక్షలు

శ్రీశైలం: క్షేత్రపరిధిలోని శ్రీశైలజగద్గురు పీఠం ప్రాంగణం పీఠాధిపతి జగద్గురు చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామీజీ వారి సన్నిధిలో జంగమ, లింగాయత్ చిన్నారులు శనివారం అయాచార లింగదీక్షలను ఆగమ శాస్త్రానుసారంగా స్వీకరించారు. ప్రతి ఏటా శ్రావణమాస రెండో వారంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచిజగద్గురుస్వామి ఆధ్వర్యంలో అయాచార లింగదీక్షలు చేయడం ఆనవాయితీగా వస్తోందని స్వామీజీ తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైలం మల్లన్న మాజీ ప్రధానార్చకులు పీఠం మల్లయ్యస్వామి, ప్రస్తుత ఉప ప్రధానార్చకులు శివశంకరస్వామి, స్వామీజీ సహాయకులు నటరాజ్ పాల్గొన్నారు.



అయాచార లింగదీక్షలుస్వీకరించిన వీరశైవ జంగమ లింగాయత్ చిన్నారులు

విత్తన సబ్సిడీ రూ.3.50 కోట్లు

నంద్యాల(సెంట్రల్): ఖరీఫ్–2023లో జిలాకు సంబంధించి వేరుశనగ, కంది, వరి, పచ్చిరొట్టె, కొర్ర, మినుము, రాగి విత్తనాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3.50 కోట్ల మేర సబ్సిడీ ఇచ్చింది. ఇందులో 4170.70 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాలకు ఎక్కువగా రూ.1.65 కోట్లు రాయితీ ఇచ్చింది. అలాగే 3366.90 క్వింటాళ్ల వేరుశనగకు రూ.1.25 కోట్ల సబ్సిడీ, బీపీటీ 5204 వరిరకం 427.5 క్వింటాళ్లకు రూ.7.48 లక్షలు, ఎన్‌డీఎల్ఆర్–7 వరి రకం 409.5 క్వింటాళ్లకు గాను రూ.7.16 లక్షలు, కందులు సాధారణంగా ఇచ్చేవి 145 క్వింటాళ్లకు రూ.3.55 లక్షలు, సీడ్ విలేజ్ పథకం కింద 36 క్వింటాళ్లకు రూ.2.43 లక్షలు రాయితీ ఇచ్చింది. వ్యవసాయశాఖ, ఏపీ సీడ్స్ సమన్వయంతో 40 శాతం రాయితీతో వేరుశనగ, 50 శాతం రాయితీతో రాగులు, కొర్రలు, పచ్చిరొట్టె విత్తనాలు, 30 శాతం రాయితీతో కందులు, పెసలు పంపిణీ చేశారు. ఆర్బీకేల ద్వారా మేలు రకం విత్తనాల్ని డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం సరఫరా చేసింది.

దివ్యాంగులకు హాస్టల్ వసతి

కర్నూలు(అర్బన్): నగరంలోని సీ క్యాంప్ ప్రభుత్వ వసతి గృహంలో 2023–24 విద్యా సంవత్సరానికి శారీరక వికలత్వం ఉన్న విద్యార్థులు ప్రవేశం పొందాలని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ జిల్లాలకు చెందిన 3వ తరగతి నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులను హాస్టల్ సంరక్షకునికి అందించాలని సూచించారు. నిబంధనల మేరకు వంద మంది విద్యార్థులకు వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, 3 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, తల్లిదండ్రుల అంగీకార పత్రం, బ్యాంకు ఖాతా నంబర్ ఉన్న పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ ప్రతులను తీసుకొని రావాలన్నారు. ప్రవేశం పొందిన వారికి ఉచిత భోజనంతో పాటు పుస్తకాలు, దుస్తులు, కాస్మోటిక్ చార్జీలు ఇస్తామన్నారు. వివరాలకు: 08518–277864ను సంప్రదించాలన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

COMPUTER EDUCATION

■ మీ ఇంటి వద్దే కంప్యూటర్ నేర్చుకోండి. C, C++, Oracle, Dtp, Tally, M.S.Office, 20సం॥ల అనుభవం గల ఫ్యాకల్టీ సం.ప్ర. 98494 78981, 75692 84167 [L-798758]

■ JIPS PARAMEDICAL college Kurnool : Free and management seats available : DMLT DANS(Anesthesia), DMST (O.T), DANS, (male nursing) 8309352305, 868617 2989 [L-798753]

ADMISSIONS

■ B.SC (N), GNM, P.B. B.Sc, Paramedical: DOA, DMLT, DMST, DDIALY, DRGA SEATS. Cont: Aayushman College, Kurnool. Cell: 98495 65780 [L-787320]

DISTANCE EDUCATION

■ REGULAR/DISTANCE/DISCONTINUED/ Direct Final year : 10th, 12th, DIPLOMA, B.TECH, M.TECH, B.A, B.COM, B.SC, M.A, M.COM, M.SC, B.S.W, B.LIC, B.B.A, B.C.A, D.ED(TTC), B.ED, LLB, MLT, DMLT, ANATISHA, OT, MPHW, ANM, GNM, MBA, AGBSC, P.HD, Contact: Kurnool. Cell: 95501 45065 [L-787321]

PARAMEDICAL

■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1930]

REAL ESTATE

■ నందికొట్కూరు రోడ్ KUDA & RERA అప్రూవల్ పార్చున్ హోమ్స్ వారి 3.64, 3.96, 4.11, 4.84 సెంట్లలో 3&4 BHK డూప్లెక్స్ విల్లాలు కట్టించి ఇవ్వబడును. కుమార్: 7993767337. [C-777009]

HOUSE FOR SALE

■ కర్నూలు – పాత బస్టాండ్, కండేరి శంకర మఠం దగ్గర 60x60 సైజు గల ఇల్లు కారు పార్కింగ్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలదు. సంప్ర: 80093 97884, 94408 61008. [L-798757]

PLOT FOR SALE

■ కర్నూలు – నంద్యాల రోడ్, ఓర్వకల్లులో జుడీషియల్ సిటీకి దగ్గరలో ఓపెన్ ప్లాట్లు & కర్నూలు–డోన్ రోడ్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు దగ్గరలో 3 సెంట్ల ప్లాట్లు కలవు. 99638 00314 [L-787324]

■ పుల్లయ్య కాలేజ్ దగ్గర న్యూ వెంచర్ లగ్జరీ డూప్లెక్స్ హౌస్ & అపార్ట్‌మెంట్ : గణేష్ నగర్‌లో 23.90 లక్షలు మొదలు & నంద్యాల చెక్ పోస్ట్ దగ్గరలో 2bhk 36 లక్షలు అమ్మకం కలదు. 90145 80500 [L-787442]

FLAT FOR SALE

■ Kuda Approval తో గణేష్‌నగర్‌లో పద్మాస్ రెసిడెన్సి & నంద్యాల చెక్‌పోస్ట్ నేహ ఎక్లేవ్ అపార్ట్‌మెంట్స్‌లో 2BHK Flats, పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ మెయిన్ రోడ్డుకి లగ్గరీ 3BHK & Duplex Villas అమ్మకానికి కలవు. 90143 35313 [L-787443]

HOUSE FOR SALE

■ APOORVA BUILDERS. Premium ready to move in houses with interiors in gated community Bank Loan Available. Cell: 81215 87551 [L-787432]

■ డూప్లెక్స్ విల్లాస్ నూతన వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ, స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, ప్లే గ్రౌండ్, హైఫై అమినిటీస్ కలవు. పుల్లయ్య కాలేజీకి దగ్గరలో, NDK రోడ్, కర్నూలు. 90524 33756 [L-787314]

■ ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వెనుక శకునాల ఇండస్ట్రియల్ హబ్ దగ్గరలో సోలార్ పార్క్ ప్రక్కన, 30x40 (2.75 సెంట్లు) సెంటు 1.10 లక్షలు. ప్లాటు కేవలం 3.00 లక్షలు మాత్రమే. నితిక డెవలపర్స్, 98884 24222 ఏజెంట్లు కావలెను. [L-798751]

■ నంద్యాల, నూనెపల్లె రోడ్డు, ఉదయానంద హాస్పిటల్ వెనుక వైపు గేటెడ్ కమ్యూనిటీలో 30x40 సైజు, ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. ధర:60 లక్షలు, మరియు కర్నూలు నందు కూడా కలవు. సంప్ర: శివ- 83414 94866 [L-787328]

TO - LET

■ కర్నూలు అబ్బాస్ నగర్‌లో హైవేకి ఆనుకొని 1300 అడుగుల షాపు (2 షెట్టర్స్, 1వ ఫ్లోర్) లో బాడుగకు ఇవ్వబడును. సం.ప్ర: పి.పురుషోత్తం రెడ్డి – 95027 00353. [L-787326]

■ కర్నూలు బాబా బృందావన్ నగర్, స్టేట్ బ్యాంక్ కాలనీలో 1వ ఫ్లోర్‌లో డబుల్ బెడ్ రూమ్ & 2వ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్ రూమ్ హౌస్ ఫ్యామిలీస్‌కు అద్దెకు కలదు. 94403 64789, 99851 98286. [L-787325]

SERVICES

HEALTH CARE

PAEDIATRICIAN

■ డా॥ M.శ్వేత, M.D., Paediatrician, పురిటి పిల్లల, చిన్న పిల్లల, నరాల, మెదడు స్పెషలిస్ట్. లిటిల్ స్టార్ పిడియాట్రిక్ క్లినిక్, 4వ లైన్, వెంకటరమణ కాలనీ, కర్నూలు. సెల్:90321 03854, 80744 05797 [L-787331]

PHYSICIAN

■ డా॥కె.చంద్రమౌళీ రెడ్డి, Gen. MED, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-787273]

GYNECOLOGY

■ డా॥కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. 2PM To 5PM & 5 PM-9PM. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-787274]

GENERAL & LAPROSCOPIC SURGEON

■ కార్తీక్ హాస్పిటల్, సుంకేసుల రోడ్, కర్నూలు. సంతాన సమస్యలు, అన్ని రకాల స్త్రీ వ్యాధులు, జనరల్, బీ.పి. షుగర్ వ్యాధులకు ఉత్తమ చికిత్స. డా॥ యస్.చంద్రశేఖర్, MD. ఫిజిషియన్, డా॥ పార్వతీదేవి, M.D., DGO., స్త్రీ వ్యాధి, ల్యాపరోస్కోపి నిపుణులు. టైమింగ్స్: 10-8PM, 08518-226162 [L-787275]

CHILDREN & SKIN SPECIALIST

■ డా॥ N. శ్రీనివాసులు రెడ్డి M.D, D.C.H., చిన్న పిల్లలు & చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp: బాలాజీ హాస్పిటల్, N.R. పేట, కర్నూలు. ఫీజు: 50/– మాత్రమే ఫోన్: 08518–225031, సెల్: 75692 21600. [L-787272]

GENERAL & LAPROSCOPIC SURGEON

■ KGN మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, KVR గార్డెన్, వడ్డేగేరి, కర్నూలు. ఆరోగ్య శ్రీ ద్వారా అపెండిక్స్, మొలలు, హెర్నియా, థైరాయిడ్, కాలికి క్లోమాలు, ఆర్థోపెడిక్, యూరాలజీ,ENT, సర్జికల్ గ్యాస్ట్రో, మొ॥ శస్త్ర చికిత్సలు చేయబడును. 93463 48653 [L-787271]

ORTHOPEDIC SURGEON

■ డా॥యస్.రవితేజ రెడ్డి, M.S., (ORTHO) (KMC మణిపాల్) ఎముకలు, నరములు, వెన్నెముక & కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు. శిరీష పాలీ క్లినిక్, అపోలో హాస్పిటల్ ప్రక్కన, 3వ లైన్, N.R.పేట, కర్నూలు. 08518 – 228666, 83412 98666 [L-787317]

BUSINESS OFFER

■ స్త్రీ/పు రూ. 25000/– తో పార్ట్ / ఫుల్ టైం పనిచేస్తూ, ప్రతి నెల / వారం, మీకు సరిపడా ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ఫోన్ : 7416064527, 7416087357. [HA-189389]

MARRIAGE SERVICES

వేదికలు

■ మీ జీవితాంతం తోడుంటారనుకున్న మీ జీవిత భాగస్వామి దూరమయ్యారని చింతించకండి. మళ్లీ మీ జీవితంలో వెలుగులు నింపడానికై అన్ని కులాల 1వ, 2వ వివాహ సంబంధాలకై సంప్ర॥ 8341220970 [K-1185585]

WANTED

■ కర్నూలు జిల్లాలోని ప్రముఖ కాలేజీలో పని చేయుటకు "క్యాష్ హ్యాండ్లింగ్" & సిస్టమ్ ఆపరేటింగ్ అనుభవం కలిగిన అకౌంటెంట్స్ కావలెను. సం.ప్ర:80089 49351 [L-787329]

■ అటెండర్లు కావలెను. స్కూలుకు సమీప కాలనీలలో నివాసం ఉంటున్న 10వ తరగతి చదివిన వారు స్కూలులో పని చేయుటకు అటెండర్లు కావలెను. సంప్ర: ఓరియన్ స్కూలు, సాయినాథ్ నగర్, గుత్తి ఫ్లై ఓవర్ దగ్గర, కర్నూలు. జీతం.10,000/- 92469 22675 [L-798756]

■ WANTED EM TEACHERS FOR I-V ENG&EVS, VII-X PS CONT: ADITHYA SCHOOL, KALLUR 94901 30596, 08518-232596 [L-286]

■ THE ORION High School. sri sai nath Nagar, Near gooty Fly over, Kurnool. Wanted Teachers To Tech Social For 3rd to V classes. and English For 6 to 8 classes. In E.M. attend Interview with all Testimonials. salary Negotiable. 92469 22675. [L-798755]

■ WANTED ICCU Nurses, Cardiology Technicians, Receptionist for Night duty, patient counsellors, personal Assistant for cardiology deparment, Pharmacists with degree, computer operators. CONTACT: Sri VIJAYA DURGA Cardiac centre, Gayathri Estates, Gooty Road, Kurnool Cell: 95029 23838, 86086 05193 [L-787330]

■ WANTED DUTY Doctors (BUMS, BAMS, BHMS, MBBS) Contact: Dr. Kailash's Clear Skin, Vidya Nagar, KURNOOL. Cell: 93938 27032 [L-787267]

■ ఫోటో ఆల్బమ్ బైండింగ్ వర్క్స్ నందు శిక్షణ మరియు ఉపాధి అవకాశం. ఎటువంటి విద్యార్హత అవసరం లేదు. భాగ్యనగర్, కర్నూలు సెల్ : 99861 08144 [L-787322]

■ WANTED SALES CONSULTANT FOR KUN HYUNDAI CAR SHOWROOM AUTO NAGAR Kurnool & NANDYAL Also Contact : (SUBBU 91601 14474 KURNOOL&ADONI) (RAFI : 88860 03134 NANDYAL) [L-798754]

■ WANTED lecturers to teach Chemistry/ Computers/ English & History for Inter & Degree college. Contact: 95505 90900/ 92907 48955 [L-470]

■ కర్నూలు సీతారామనగర్‌లో గల ఇంట్లో పనిచేయుటకు వాచ్‌మెన్ మరియు ఇంటి పని చేయుటకు భార్య, భర్త కావలెను. రూం+ జీతం: 17,000/– ఇవ్వబడును. వివరాలకు సంప్ర: 94911 11733, 94940 90202, 94911 11733 [L-787313]

■ ప్రముఖ క్రిష్ణకాంత్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 87126 00601 [L-787293]

■ ప్రముఖ బ్యాంక్స్ ద్వారా అన్ని రకాల లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఫుల్/పార్ట్ టైమ్ లేడి టెలికాలర్స్ & ఎగ్జిక్యూటివ్స్ (M/F)కావలెను. సం.ప్ర 98665 04962 [L-787327]

■ కర్నూలు జిల్లాలో మీ సొంత మండలాల్లో పనిచేయుటకు ఆసక్తి గల యువతీ/యువకులు కావలెను. జాబ్ రోల్: ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్. జీతం: 10,000 – 30,000. అర్హత: ఇంటర్మీడియట్/డిగ్రీ. సంప్ర:98493 71537. నోట్: మీ బయోడేటాను పై నెంబర్‌కి వాట్సాప్ చేయగలరు. [L-787441]

■ Wanted Male Class Incharges and Marketing Executives Salary upto : 12000/- Qualification: Inter/ Degree. Place of Work Master Minds College, Kurnool. Contact: 98487 33342 [G-4580]

■ వివిధ శాఖలలో కాంట్రాక్ట్ & బెట్ సోర్సింగ్ జాబ్స్ కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, జూ॥ అసిస్టెంట్స్, రికార్డ్ అసిస్టెంట్స్, ఆఫీసు అసిస్టెంట్స్ అ: 10th-PG, ఆకర్షణీయమైన జీతం. 9492881006 [G-7557]

■ అర్జెంటుగా మూతపడ్డ కంపెని పాణ్యం రైల్వే గేట్ దగ్గర స్టీల్ కంపెనీలో పనిచేయుటకు వాచ్‌మెన్, సూపర్ వైజర్స్ కావలెను. జీతం: 6,000/– కుటుంబంతో ఉండవలెను. ఉచిత గృహ వసతి, Email:mktg.sec2011@gmail.com సంప్రదించండి ఫోన్ : 9440050036, 9494441627, 7569783139. [H-788663]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-12052]

■ కష్టపడక్కర్లేదు కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7993583999 [HA-543]

■ హరేకృష్ణ హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/కావలెను. ఫ్రీ వసతి+భోజనం.జీ:18K. హైదరాబాద్ ఫోన్: 9640258899, విజయవాడ:9640648899 [H-189325]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15 -16 వేలు, ఫోన్: 8247500952, 9515108830 [H-788526]

■ జాబ్ గ్యారంటీ 18–50సం॥ల మహిళలు, పురుషులు అర్జెంటుగా కావలెను. ఫ్రీ రూం+ భోజనం, జీతం: 25000/–వేల వరకు. ఫోన్ : 9346605007 [HA-10956]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94909 94349
94412 10725